జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 9, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



**మహేశ్వరం, జనవరి 08,(ప్రజా జ్యోతి)** గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం పీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్ష నటరాజన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో పీసీసీ, డీసీసీ కమిటీల బలోపేతం, రానున్న మున్సిపల్, కార్పొరేషన్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల

వివరాలు 3లో..



## సికింద్రాబాద్ అస్థిత్వాన్ని దెబ్బతీసే
# కుట్రలు సాగనివ్వం

**సికింద్రాబాద్ / బోయిన్‌పల్లి, జనవరి 8 (ప్రజాజ్యోతి):** ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన సికింద్రాబాద్ ప్రాంత అస్థిత్వాన్ని దెబ్బతీయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. గురువారం పద్మారావు నగర్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమానికి హాజరైన ఆయన, అనంతరం స్థానికంగా మీడియాతో మాట్లాడారు. సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 11వ తేదీన బాలంరాయ్‌లోని లీ ప్యాలెస్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వాణిజ్యఉవ్యాపార, కార్మిక సంఘాలు, వివిధ కాలనీలు, బస్తీల కమిటీల ప్రతినిధులతో విస్తృత సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు నిర్వహించనున్న భారీ ర్యాలీతో పాటు భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తామని వెల్లడించారు. హైదరాబా ద్‌ఉసికింద్రాబాద్ జంట నగరాలుగా ప్రపంచవ్యాప్త

వివరాల9లో..

## రాజేంద్రనగర్ అస్తిత్వం కోల్పోయేలా ప్రభుత్వం పోకడలు

రాజేంద్రనగర్ ను హైదరాబాద్ లో కలుపొద్దు
రాజేంద్రనగర్ లో సైబరాబాద్ లో కలపాలి
హైదరాబాద్ వద్దు సైబరాబాద్ ముద్దు అని
ఆరంగర్ లో బిఆర్ఎస్ నాయకులు
రిలే నిరాహార దీక్షలు
పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్
నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి





### మహేశ్వరం రామకృష్ణాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీకి
# భారీ షాక్

- రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్‌లోకి చేరికల జోరు
- టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్

**ధారూర్ జనవరి 08( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి పీహెచ్‌సీని శుక్రవారం నాడు సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతి .సిబ్బంది పాల్గొన్నారు.

వివరాల9లో..



## వృక్ష రక్షతి రక్షిత

### డా.బి.నాగేందర్ జిజిహెచ్ సూపరింటెండెంట్ మహేశ్వరం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ లోని గిఫ్ట్ ఏ ప్లాంట్ ఛాలెంజ్ అనేది ఒకరికొకరు మొక్కలను బహుమతిగా ఇచ్చు కొని వాటిని సంరక్షం చడంలో ఒక సామాజిక కార్యక్రమం మొక్కలను బహుమతిగా ఇచ్చి వాటి పెరుగుదల సంరక్షణ ఆనందాన్ని పంచుకుంటూ సంరక్షంచే ఒక భాగమని అన్నారు ఈ మెరకు ,అనస్థీషియా డిపార్ట్‌మెంట్ హెచ్ ఓ డి డా. సదనా మరియు అసోసియేట్స్, అసిస్టెంట్, సీనియర్ రెసిడెంట్స్ వైద్యులు వివిధ రకాల 20 మొక్కలను ఆసుపత్రి పచ్చదనం కోసం బహుకరించారు , గిఫ్ట్ ఏ ప్లాంట్ అనేది పర్యావరణ పరిరక్షణ కోసం

వివరాల5లో..

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణకు ఆహ్వానం

**వివేకానంద ఆశయాలను అమలు చేసే దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**కూకట్ పల్లి, జనవరి 08 (ప్రజా జ్యోతి) :** ఈనెల 12వ తేదీన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మోతి నగర్‌లో నిర్వహించనున్న స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని, మూసాపేట్ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర స్వామి నాయకత్వంలో మూసాపేట్ డివిజన్ నాయకులతో కలిసివచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్ నాయకులు, మోతి నగర్ డివిజన్ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ కార్యక్రమంలో తాను కచ్చితంగా పాల్గొంటానని, స్వామి వివేకానంద ఆశయాలు, భావజాలాన్ని సమాజంలో అమలు చేసే దిశగా అందరం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో హాజరైన ప్రతి ఒక్కరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# శంషాబాద్ లేబర్ అడ్డ దగ్గర ఇంద్రమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

**- ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జైపాల్ రెడ్డి**

**శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావుకు వినతి**



**రాజేంద్రనగర్, జనవరి 08 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ లేబర్ అడ్డ దగ్గర ఇంద్రమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి జైపాల్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సర్కిల్ పరిధిలోని లేబర్ అడ్డ వద్ద ఇంద్రమ్మ క్యాంటీన్ ను ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, శంషాబాద్ మండల ఏఐటియుసి అధ్యక్షలు అన్నెపు ప్రభు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి నరేష్‌నాయక్ కలిసి శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూశంషాబాద్ పట్టణ కేంద్రంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వలసలు వచ్చి కార్మికులు అధిక సంఖ్యలో వచ్చి అడ్డాల మీద కూలీ పనులు చేస్తున్నారు. అడ్డాల మీద పనులు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక పూట తిని తినక చాలీ చాలని కడుపు నింపుకొని జీవిస్తున్నారు. శంషాబాద్ పట్టణ కేంద్రంలో లేబర్ అడ్డాల దగ్గర ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేస్తే కార్మికులకు కూలీ పనులు దొరకనిచో కార్మికులు ఇందిరమ్మ క్యాంటీన్ లో ఉదయం టిఫిన్ మరియు మధ్యాహ్నం ఐదు రూపాయల భోజనం చేస్తారు. దీనిని వద్ద కార్మికులు ఉపవాసం ఉండకుండా తింటారని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు అనిత, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండక్కి ఊరెళ్లే ప్రజలకు వనస్థలిపురం ఇన్స్పెక్టర్ మహేష్ సూచనలు





**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 08 (ప్రజాజ్యోతి)** వనస్థలిపురం నుండి సంక్రాంతి పండక్కి తమ సొంతూళ్లకు వెళ్లే ప్రజలకు వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి. మహేష్ పలు విలువైన సూచనలు అందించారు. ఊరికి వెళ్లేవారు సెంట్రల్ లాక్ వేసుకోవడం ఉత్తమం అన్నారు. నేడు బంగారం ధర విపరీతంగా పెరిగిందని బంగారంపై ఆశతో దొంగలు ఇంటిలోకి వచ్చి బంగారాన్ని తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని అందుకే ఇంటిలో ఉన్న బంగారం, నగదు విలువైన వస్తువులు బ్యాంకు లాకర్ లో భద్రపరచుకోవడం ఉత్తమం అన్నారు. ఇరుగుపొరుగు వారికి మీ ఫోన్ నెంబర్ ఇచ్చి ఊరికి వెళుతున్న విషయం చెబితే వారు మీ ఇంటిపై ఓ కన్ను వేసి ఉంచడం జరుగుతుందన్నారు. డోర్ కు కర్టెన్ వేయడం తో పాటు ఇంటి లోపల బల్బు వేసి ఉంచితే ఇంటిలో మనుషులు ఉన్నారు అని దొంగలు భావించే అవకాశం ఉంటుంది. మీరు ఊరికి వెళ్తున్న విషయాన్ని అపరిచిత వ్యక్తులకు తెలియజేయకపోవడం ఉత్తమం. ప్రయాణాల్లో తోటి ప్రయాణికులు ఇచ్చే తినుబండారాలు తీసుకోకపోవడం ఉత్తమమని ఎందుకంటే వాటిలో మత్తు పదార్థాలు కలిపి ఇచ్చే అవకాశం ఉంటుంద´న్నారు. ఊరికి వెళ్తున్న సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తే పెట్రోలింగ్ సిబ్బంది ఆ ఇంటిపై నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. ఇంటి ముందు ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పండక్కి సొంతులకు వెళ్లి సంతోషంతో తిరిగి హైదరాబాదుకు చేరుకోవాలని ఇన్స్పెక్టర్ టి. మహేష్ ఆకాంక్షంచారు.

## బాలానగర్‌లో విషాదం: డీసీఎంను ఢీకొన్న బైక్.. యువకుడి దుర్మరణం

**అతివేగమే ప్రమాదానికి కారణం... బాలానగర్ సిఐ నరసింహారాజు**

**బాలానగర్, జనవరి 08 (ప్రజా జ్యోతి) :** బాలానగర్‌లోని ఉష కంపెనీ సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహారాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఉష కంపెనీ యూటర్న్ వద్ద వేగంగా దూసుకొచ్చిన ఓ బైక్ గుర్తుతెలియని డీసీఎం వాహనాన్ని వెనక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న ధనాంజనీయులు (28) అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందిన వెంటనే బాలానగర్ పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణంగా ప్రాథమిక విచారణలో తెలుస్తోంది. కేసు నమోదు చేసిన పోలీసులు డీసీఎం వాహనం, దాని డ్రైవర్‌ను గుర్తించడానికి ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు.





## దేవుని గుడి తండాలో నిఘా నేత్రాలు



**కేశంపేట జనవరి 8 (ప్రజాజ్యోతి)** కేశంపేట మండల పరిధిలోని దేవుని గుడి తండాలో గ్రామ నాయకులు బద్రు నాయక్ సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నిఘా నేత్రాలు గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయడంతో నేరాల తోపాటు చోరీలను నియంత్రలోనికి తీసుకురావచ్చు అని స్థానికులు పేర్కొన్నారు. సీసీ కెమెరాను గురువారం స్థానిక కేశంపేట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ అశోక్ రెడ్డి, మల్లేష్ లు గ్రామస్తులతో కలసి సిసి కెమెరాలు బిగించారు తండావాసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో నాయకులను బద్రునాయక్ ను అభినందించారు

## బస్తి బాట లో విద్యుత్ అధికారుల పర్యటన

**సమస్యలపై అధికారులకు స్థానిక ప్రజల వినతిపత్రం**

**సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్న అధికారులు**



**కూకట్ పల్లి, జనవరి 08 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ ప్రగతి నగర్ లో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బస్తీ బాటలో భాగంగా విద్యుత్ అధికారులు డిఈ, ఏడి, ఏఈ గురువారం పర్యటించారు. ఇందులో భాగంగా ప్రగతి నగర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై అధికారులకు వివరించారు. కొత్త వీధి స్తంభాలు, కొత్త ట్రాన్స్ఫారం కొరకు వినతి పత్రం అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో వెల్ఫేర్ అధ్యక్షులు భూమల అశోక్, ప్రధాన కార్యదర్శి జిట్టా సునీల్ కుమార్ యాదవ్, సభ్యులు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ గా కోటి ప్రదీప్ నియామకం



**రాజేంద్రనగర్, జనవరి 08 (ప్రజా జ్యోతి)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ 44వ రాష్ట్ర మహాసభలలో తెలంగాణ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ గా శంషాబాద్ కు చెందిన కోటి ప్రదీప్ ను నియమిస్తూ ఏబీవీపీ తెలంగాణ అధ్యక్షులు రావుల కృష్ణ ప్రకటించారు. ఈ మేరకు కోటి ప్రదీప్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో తన లాంటి సామాన్య కార్యకర్త కు శంషాబాద్ విభాగ్ లో అవకాశం ఇస్తూ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ గా అవకాశాం కల్పించిన రాష్ట్ర శాఖ కు ధన్యవాదములు తెలుపుతున్నానన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యల పై మరింత ఉద్రిక్తంగా పోరాటం కొనగిస్తానని అన్నారు. విద్యార్థుల లో జాతీయ భావాలను పెంచటం కోసం రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తామని తెలియజేశారు. కాగా కోటి ప్రదీప్ బాల్యం నుండే సంఘ్ స్వయక్ సేవక్ గా ఉంటూ ఏబీవీపీ కార్యకర్త గా విద్యార్థుల సమస్యల పై పోరాటం చేస్తున్నారు.

## గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి





**మహేశ్వరం, జనవరి 08, (ప్రజా జ్యోతి)** గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం పీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో పీసీసీ, డీసీసీ కమిటీల బలోపేతం, రానున్న మున్సిపల్, కార్పొరేషన్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రజాదరణ పొందిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కుట్రపూరితంగా రద్దు చేయడాన్ని పేరు మార్పును నిరసిస్తూ తీర్మానం చేయడం జరిగింది. అలాగే పాత పేరుతోనే కొనసాగించాలని ఈ నెల 10 నుండి ఫిబ్రవరి 25 జరిగే బచావో సంగ్రామ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ విజయ్ కు పలువురి సన్మానం




**యాచారం, జనవరి 08 (ప్రజాజ్యోతి)**: మండల పరిధిలోని నందివనపర్తిలో నూతన సర్పంచ్ రాయికంటి విజయకుమార్, పంచాయతీ కార్యదర్శిని గురువారం గ్రామానికి చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. ఈ సందర్భంగా వారంతా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. గ్రామంలో మౌలిక వసతుల కొరతను అధిగమించేలా అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే నిరంతరం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేయాలని వారంతా ఆకాంక్షంచారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ సంక్షమ పథకాలను సద్వినియోగం చేసుకునేలా పథకాల ద్వారా అర్హులైన వారంతా లబ్ధి పొందేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ముచ్చర్ల సతీష్, సైతాన్ బాలరాజ్, శేఖర్, కొండూరు వెంకటయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముద్దేంగూడలో అయ్యప్పస్వాముల ఇరుముడి పూజ లి పూజలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి



**షాబాద్ జనవరి 8 (ప్రజాజ్యోతి)** షాబాద్ మండలంలోని ముద్దేంగూడ గ్రామంలో గురువారం నిర్వహించిన అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజ కార్యక్రమం లో షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రావ ంలో శివాలయం నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్వేద నర్సింలు, సహకార సంఘం మాజీ చైర్మన్ చల్లా శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుర్వ జయమ్మ సుదర్శన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నెలలో ఇప్పటివరకు అత్యధికంగా 12,392 ట్రాక్టర్ల అమ్మకాలతో సోనాలికా బలమైన పనితీరును నమోదు చేసింది




**న్యూఢిల్లీ, 3 జనవరి'26:** భారతదేశపు నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ 2025 క్యాలెండర్ సంవత్సరాన్ని శక్తివంతమైన గరిష్ట స్థాయిలో ముగించింది, ఎందుకంటే బ్రాండ్ డిసెంబర్ నెలలో ఇప్పటివరకు అత్యధికంగా 12,392 ట్రాక్టర్ల అమ్మకాలను నమోదు చేసింది. కొత్త పనితీరు శిఖరం రికార్డు బద్దలు కొట్టే ప్రదర్శనలు మరియు కొత్త మైలురాళ్ల ద్వారా నిర్వచించబడిన మైలురాయి సంవత్సరానికి పరిపూర్ణ ముగింపుగా సూచిస్తుంది. ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, "డిసెంబర్‌లో ఇప్పటివరకు అత్యధికంగా 12,392 ట్రాక్టర్ల అమ్మకాలతో మా కొత్త విజయం విభిన్న వ్యవసాయ పరిస్థితులలో మా వినూత్న ట్రాక్టర్లతో ఐఖవీను అందించడంపై మా దీర్ఘకాల దృష్టిని బలోపేతం చేస్తుంది. గత సంవత్సరంతో పోలిస్తే రబీలో విత్తే ప్రాంతం గణనీయంగా పెరగడంతో రైతుల మనోభావాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి, ఇది ఆశాజనకమైన పంట భవిష్యత్తు మరియు వినూత్న యంత్రాల ద్వారా నడిచే స్థిరమైన వృద్ధిని సూచిస్తుంది. 2026 నూతన సంవత్సరంలో మనం ముందుకు సాగుతున్నప్పుడు, స్థిరమైన భవిష్యత్తును నిర్మించడంలో రైతులకు శక్తినిచ్చే సాంకేతికత ఆధారిత పరిష్కారాల ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ వృద్ధిని నడిపించడానికి మనమందరం సిద్ధంగా ఉన్నాము."సోనాలికా యొక్క తాజా పనితీరు, విభిన్న భారతీయ వ్యవసాయ పరిస్థితుల కోసం రూపొందించబడిన పనితీరు ఆధారిత పరిష్కారాలను అందించడంలో బ్రాండ్ యొక్క స్థిరమైన దృష్టిని హైలైట్ చేస్తుంది. కొత్త యుగ సాంకేతికతలు మరియు డిజైన్‌తో పూర్తిగా లోడ్ చేయబడిన ప్రతి సోనాలికా ట్రాక్టర్ రైతులకు కార్యాచరణ విశ్వసనీయత మరియు దీర్ఘకాలిక విలువను అందించే బలమైన నాణ్యతకు చిహ్నం. సంవత్సరాలుగా, సోనాలికా భారీ-డ్యూటీ ట్రాక్టర్లను తయారు చేయడంలో గర్వకారణమైన వారసత్వాన్ని మరియు బలమైన ఖ్యాతిని నిర్మించుకుంది, ఇవి వివరణాత్మక రైతు అంతర్దృష్టుల ప్రకారం రూపొందించబడ్డాయి - ఈ విధానం 18o లక్షల మంది రైతులకు ఉజ్వల భవిష్యత్తును నిర్ధారిస్తుంది. హోషియార్‌పూర్‌లోని ప్రపంచంలోనే నంబర్ 1 ప్లాంట్‌లో కంపెనీ తయారీ సామర్థ్యం విశాలమైన ఛానల్ భాగస్వామి నెట్‌వర్క్‌తో కలిసి, ఆన్-ఫీల్డ్ సామర్థ్యాన్ని పెంచే

# విద్యుత్ అధికారులు బస్తి బాట

**- మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**- విద్యుత్ అధికారులు బస్తీ పర్యటనలో భాగంగా కార్పొరేటర్ ను కలిసిన బొకే అందజేత**



**రాజేంద్రనగర్, జనవరి 08 (ప్రజా జ్యోతి)** బస్తీ పర్యటనలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సూచించారు. విద్యుత్ అధికారులు చేపట్టిన బస్తీ పర్యటనలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తో కల శ్రీనివాస్ రెడ్డిని కలిసి బుక్కే అందజేసి, విద్యుత్ సమస్యలపై చర్చించి అనంతరం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యలపై బస్తీ పర్యటనలు భాగంగా నేరుగా ప్రజలతో మమేకం అయి ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు కీలకమైన అంశాలు, సమస్యల పై చర్చించడం జరిగిందన్నారు. అదే విధంగా డివిజన్ పరిధిలోని ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ మార్పిడి మరియు దెబ్బతిన్న స్తంభాలు సింగిల్ ఫేస్ కారణంగా ఇబ్బంది పడుతున్న తదితర సమస్యల పై అధికారులకు వివరించడం జరిగిందన్నారు. పలు సమస్యలను పర్యటించి వీలైనంత త్వరగా డివిజన్లోని సమస్యలన్నీ పరిష్కరించాలని తెలియజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన విద్యుత్ అదికారులు వీలు అయినంత త్వరగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ సర్కిల్ ఎస్ఈ శ్రీరాం మోహన్, డిఈఎస్ రత్నాకర్, చంద్ర శేఖర్, భాస్కర్, ఎడిఈ ఈశ్వర్ ప్రసాద్, ఏఈఎస్ సతీష్, సాయి కుమార్,



# సీపీఐ పార్టీ 100 సంవత్సరాల ఉత్సవాలను జయప్రదం చేయండి

**- మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి దత్తు నాయక్**



**మహేశ్వరం, జనవరి 08, (ప్రజా జ్యోతి)** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో జనవరి 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మహేశ్వరం కందుకూర్ బాలాపూర్ మండలాలలో 79 గ్రామా, పట్టణలలో ప్రచార జాతను నిర్వహిస్తున్నామని ఈ జాత జనవరి 9వ తారీకు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది ఈ జాత ప్రారంభానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరవుతున్నారు. అని సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బీ దత్తు నాయక్ మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఖమ్మం పట్టణంలో జనవరి 18న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. భారతదేశంలో సిపిఐ ఏర్పడిన తర్వాత రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని ఆయన అన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసి నిజాం సంస్థానాన్ని ప్రజాస్వామ్య పరిపాలన కోసం అశువులు బాపిన వీరులు ఎందరో కమ్యూనిస్టులే అని ఆయన తెలిపారు. బాంచన్ దొర నీ కాళ్లు మొక్కుతా అని పిలిచే కాలము నుండి తలెత్తుకొని తిరిగే కాలం వైపు సమాజం నడిచింది, అంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితమే అని ఆయన అన్నారు. జాతీయ ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక వర్గ పోరాటాలకు ప్రజా పోరాటాలకు సిపిఐ పార్టీ నాయకత్వం నిర్వహించిందని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో జరిగే ప్రచార యాత్రను పార్టీ శ్రేణులు సానుభూతిపరులు కార్మిక నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# రాజేంద్రనగర్ అస్తిత్వం కోల్పోయేలా ప్రభుత్వం పోకడలు

**రాజేంద్రనగర్ ను హైదరాబాద్ లో కలుపొద్దు**

**రాజేంద్రనగర్ లో సైబరాబాద్ లో కలపాలి**

**హైదరాబాద్ వద్దు సైబరాబాద్ ముద్దు అని ఆరంగర్ లో బిఆర్ఎస్ నాయకులు రిలే నిరాహార దీక్షలు**

**పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి**







**రాజేంద్రనగర్, జనవరి 08 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ అస్తిత్వం కోల్పోయేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఒంటెద్దు పోకడ పోతుందని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ ను హైదరాబాదులో కలపటాన్ని వ్యతిరేకిస్తూ హైదరాబాద్ వద్దు సైబరాబాద్ ముద్దు అనే నినాదాలతో గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆరాంఘర్ చౌరస్తా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఈ దీక్షలకు ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి హాజరై మాట్లాడారు. చరిత్రను చెరపొద్దు రాజేంద్రనగర్ సర్కిల్ హైదరాబాద్ కు మార్చొద్దని సైబరాబాద్ లోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తల, తోక లేని విధంగా కాటేదాన్ ను మైలార్దేవపల్లి డివిజన్లుగా మార్చిరని అన్నారు. ఈ చౌకబారు నిర్ణయం వల్ల రాజేంద్రనగర్ సర్కిల్ అస్తిత్వం కోల్పోయే ప్రమాదంలో పడిందని ప్రభుత్వముపై ధ్వజమెత్తారు. ఒంటెద్దు పోకడల నిర్ణయం సరైనది కాదని అభివృద్ధికి కుంటుపడుతుందని తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ నిర్ణయానికి వెనుకకు తీసుకోవాలని లేదంటే మరో ఉద్యమ రూపం దాల్చుతామని హెచ్చరించారు. ఈ యొక్క నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అదేవిధంగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ప్రకాష్ గౌడ్ గౌడు కు తెలియదా ఇంత కూడా అవగాహన లేకుండా ఇలాంటి నిర్ణయాలకు ఎట్లా మద్దతు పలుకుతాడని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇప్పటికైనా రాజేంద్రనగర్ సర్కిల్ ను హైదరాబాదులో కలపాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక తీసుకోవాలనేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ నాయకులు ఉద్యమ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం రామకృష్ణాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**-రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్‌లోకి చేరికల జోరు**

**-టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి**



**మహేశ్వరం, జనవరి 08,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మహిళా జనరల్ సెక్రెటరీ అనురాధ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి సమక్షంలో చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి దేప భాస్కర్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఇస్తున్న పారదర్శకమైన మరియు పేదల పక్షపాతి పాలనను ప్రజలు హర్షిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు క్షేత్రస్థాయిలోకి వెళ్తుండటంతో ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల నేపథ్యంలో డివిజన్‌లోని బిఆర్ఎస్, బిజెపి నాయకులు వరుసగా పార్టీలో చేరుతుండటం శుభపరిణామం. మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూన్న గణేష్ నేత, ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత,గట్ల రవీంద్ర, జ్ఞానేశ్వర్ యాదవ్,యాదవ్, రేణుక,స్వరూప, మాధవి, కవిత, ప్రమీల, రమాదేవి, లక్ష్మ బాయి తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షునిగా లొంక శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యాదయ్య సమక్షంలో ఎన్నిక**





**చేవెళ్ల జనవరి 08(ప్రజా జ్యోతి)** చేవెళ్ళ మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం చేవెళ్ల మండల సర్పంచుల సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గొల్లపల్లి గ్రామ సర్పంచ్ లొంక శ్రీనివాస్ గౌడ్ ను మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే సంఘం ప్రధాన కార్యదర్శిగా గుండాల గ్రామ సర్పంచ్ నక్క బుచ్చి రెడ్డి, ఉపాధ్యక్షులుగా లావణ్య రాజశేఖర్, అశోక్, కార్యదర్శిగా మైపాల్ రెడ్డి, గౌడిచర్ల శ్రీనివాస్, సింధూర వెంకటేష్, జాయింట్ సెక్రటరీగా అనురాధ అశోక్, బుచ్చయ్య,చెవుల నిర్మల నర్సింలు, జుట్టు లావణ్య యాదయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...సర్పంచ్లు ఆయా పంచాయతీ పరిధిలోన ప్రతి గల్లీ పర్యటించి సమస్యలు తెలుసుకోవాలని కోరారు. ప్రజలతో మమేకమైన గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు.. మండలంలోని సర్పంచులు అందరితో మమేకమై గ్రామాభివృద్ధిలో ముందుకు సాగాలని అధ్యక్షునికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ళ పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, అంతారం సర్పంచ్ రామస్వామి, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్ రెడ్డి, ఈర్లపల్లి రాజశేఖర్, పడాల ప్రభాకర్, పాండు గౌడ్, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, తిప్పని రాంరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మధు, ఓబిసి మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ మల్లేష్, కుమ్మెర ఉపసర్పంచ్ పాండు గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు లియాకత్, ఆవుసుల సునీల్ వివిధ గ్రామాల ఉప సర్పంచులు వార్డు సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియాపై రైతులకు అపోహలొద్దు

**- యూరియా సరిపడా ఉంది**

**- వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు**

**- యూరియా పంపిణీపై డీలర్లకు అవగాహన కార్యక్రమం**



**చేవెళ్ల జనవరి 08(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలో రైతులకు యూరియా సరిపడా ఉందని రైతులు ఎలాంటి అపోహాలు చెందొదని వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు తెలిపారు. చేవెళ్ల వ్యవసాయ సంచాలకులు సురేష్ బాబు ఆధ్వర్యంలో చేవెళ్ల మండలంలో నేడు విత్తనాలు ఎరువులు పురుగు మందుల లైసెన్సు పొందిన డీలర్లకు యూరియా పంపిణీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... రైతులు యూరియా లభ్యత విషయంలో ఎలాంటి అపోహలను నమ్మొద్దన్నారు. ప్రభుత్వం సకాలంలో యూరియా సరఫరా చేస్తుందని స్పష్టం చేశారు. మండలంలోని ప్రభుత్వ అనుమతి పొందిన డీలర్ల వద్ద రైతులకు అవసరం మేరకు యూరియా అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. పంటలకు అవసరమైన మేరకు యూరియా వినియోగించాలని సూచించారు. అధిక మోతాదులో వాడటం వల్ల నేల సారవంతం కోల్పోయి దిగుబడులపై తగ్గుతుందని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్, విస్తరణ అధికారులు రమ్య, మౌనిక, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.



# ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌లో విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమం

**బోయిన్ పల్లి, జనవరి 8 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమంలో హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. బోయిన్ పల్లి విద్యుత్ శాఖ అధికారులు డీఈ గోపాల్ రావు ఆధ్వర్యంలో మల్లికార్జున్ కాలనీ రోడ్ నెంబర్ఉ4, ఫ్రెండ్స్ కాలనీలలో పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీల్లో విద్యుత్ పోల్స్ అవసరం, విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్నాయని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలపై స్పందించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, డీఈ గోపాల్ రావుతో కలిసి వారం నుంచి పది రోజులలో కాలనీల్లో అవసరమైన చోట్ల పోల్స్ ఏర్పాటు చేసి, బంచ్ కేబుల్ వేస్తామని హామీ ఇచ్చారు. 2



# విద్యుత్ శాఖ.. ప్రజా బాట

## - విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట
## - ఏడిఈ సాయినాథ్ కుమార్ ఏఈ రాజేందర్

**చేవెళ్ల జనవరి 08(ప్రజా జ్యోతి):** గ్రామాలలో క్షత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఏడిఈ సాయినాథ్ కుమార్ ఏఈ రాజేందర్ తెలిపారు. ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల గ్రామంలో లో వోల్టేజ్ సమస్య ఉందని కనకమామిడి మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు 100కేవీ ట్రాన్స్ఫార్మర్ కు మరమ్మత్తులు చేశారు. అలాగే మల్లికార్జున నగర్ విశ్వబ్రాహ్మణ రెడ్డి కాలనీవాసులు గత కొన్ని రోజులలో లో వోల్టేజ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడి తచాలావరకు ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోయాయని కాలనీవాసులు సమస్యపై పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించుకున్నారని ఈ విషయంపై చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజ ఆగి రెడ్డి పిఏసిఎస్ మాజీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి స్పందించి వోల్టేజ్ సమస్యను తీర్చేందుకు విద్యుత్ అధికారులతో మాట్లాడి కొత్త ట్రాన్స్ఫార్మర్ వేయించారు. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసే దిమ్మెను మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి సొంత డబ్బులతో కట్టించారు. సమస్య



తీర్చినందుకు కాలనీ వాసులు మాజీ సర్పంచ్, మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని అధికారులు స్పష్టం చేశారు. ఎక్కడ సమస్య ఉన్న విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్లు భాస్కర్ రెడ్డి సునీల్ పుల్లయ్య వీరన్న నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి నత్తి కృష్ణారెడ్డి కనకమామిడి మల్లారెడ్డి జూకన్న గారి లక్ష్మరెడ్డి విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



**బోయిన్ పల్లి, జనవరి 8 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో బోయినపల్లి లోని సి. ఎం. ఆర్ పాఠశాలలో జిల్లాస్థాయి సబ్ జూనియర్ ఖోఖో జట్టు ఎంపిక పోటీలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సి. ఎం. ఆర్ పాఠశాలల డైరెక్టర్ ఎస్. కే. రెడ్డి హైదరాబాద్ జిల్లా సబ్ జూనియర్ ఖోఖో జట్టును అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్. కే. రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడారంగంలో కూడా ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో మెరుగైన ప్రదర్శనతో హైదరాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు పోషప్ప, కార్యదర్శి పులి కిషోర్, జిల్లా కోచ్ పీఈటీ ప్రసాద్, రవి నాయక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన సేవా సంస్థ సేవలు బాగున్నాయి కొండ విజయ్ కుమార్




**శేరిలింగంపల్లి, జనవరి 08 (ప్రజాజ్యోతి):** హెూప్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ కొండ విజయ్, స్పందన సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి చేతుల మీదుగా స్పందన సేవా సంస్థ అధ్యక్షులు కొమ్ముల శ్యామ్ ఆధ్వర్యంలో నూతనంగా జాయిన్ అయినా వారందరికీ ఐడి కార్డ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండ విజయ్ మాట్లాడుతూ... స్పందన సేవా సంస్థ కార్యక్రమాలు బాగున్నాయని మరింత సేవ చేయడానికి,ఆహార పంపిణీ కొరకు కిరాయి వాహనాలపై ఆధారపడే సంస్థ కొరకు త్వరలోనే ఓమ్ని లాంటి బండి కొని పెడతానని హామీ ఇవ్వడం జరిగింది. వారికి ఈ సందర్భంగా సంస్థ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు సంస్థ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ. షేక్ సలీం,ట్రెజరర్. అలిగే వినోద్, బేగారి ఆనంద్,రాంబాబు, రవి, అశోక్, లాలూ ప్రసాద్, మల్లేష్ యాదవ్, షేక్ హాజీ, పెండ్యాల ప్రశాంత్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈనెల 15 వరకు ఫ్లిప్‌కార్ట్ మకర సంక్రాంతి, లోహ్రీ సేల్

**హైదరాబాద్, జనవరి 08 (ప్రజా జ్యోతి) :** భారత దేశానికి చెందిన ఫ్లిప్‌కార్ట్ గ్రూప్‌కు చెందిన డిజిటల్ బి టూ బి మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ తన హెూల్‌సేల్ సభ్యుల కోసం జనవరి 04 నుండి 15 వరకు మకర సంక్రాంతి, లోహ్రీ సేల్‌ను ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుటూ తక్కువ పరిమాణాల్లోనే ఎక్కువ పొదుపులతో లాభాలను పెంచే లక్ష్యంతో రూపొందించిన ఈ పండుగ సేల్, ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ ఫిజికల్ స్టోర్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో ఆకర్షణీయమైన విలువ ఆధారిత ఆఫర్లను అందిస్తోందని తెలిపారు. పండుగలను పురస్కరించుకొని ప్రతి కొనుగోలుతో అత్యుత్తమ పొదుపులను పొందండి అనే హామీని నెరవేర్చేందుకు ఈ సేల్‌ను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఈ సేల్ ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ యాప్‌తో పాటు అన్ని ఫిజికల్ స్టోర్లలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. కిరాణా భాగస్వాములు, సభ్యులు ఎఫ్‌ఎంసీజీ, ఆహారం, పానీయాలు, వ్యక్తిగత సంరక్షణ, గృహ సంరక్షణ, సాధారణ వస్తువులు వంటి విభాగాల్లో గరిష్టంగా 80 శాతం వరకు పొదుపును పొందవచ్చని తెలిపారు.

# వృక్ష రక్షతి రక్షిత

## డా.బి.నాగేందర్ జిజిహెచ్ సూపరింటెండెంట్ మహేశ్వరం

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ లోని గిఫ్ట్ ఏ ప్లాంట్ ఛాలెంజ్ అనేది ఒకరికొకరు మొక్కలను బహుమతిగా ఇచ్చుకొని వాటిని సంరక్షించడంలో ఒక సామాజిక కార్యక్రమం మొక్కలను బహుమతిగా ఇచ్చి వాటి పెరుగుదల సంరక్షణ ఆనందాన్ని పంచుకుంటూ సంరక్షించే ఒక భాగమని అన్నారు ఈ మెరకు ,అనస్థీషియా డిపార్ట్‌మెంట్ హెచ్ ఓ డి డా.సదనా మరియు అసోసియేట్స్, అసిస్టెంట్, సీనియర్ రెసిడెంట్స్ వైద్యులు వివిధ రకాల 20 మొక్కలను ఆసుపత్రి పచ్చదనం కోసం బహుకరించారు , గిఫ్ట్ ఏ ప్లాంట్ అనేది పర్యావరణ పరిరక్షణ కోసం



మరియు పచ్చదనాన్ని పెంచడం కోసం చేసే ఒక మంచి ప్రయత్నశీ అని పేరుకొన్నారు, ఈ కార్యక్రమములో జి ఎం సి వైస్ ప్రిన్సిపాల్ డా. ఉమాశంకర్, డా.సుజాత ఆర్ ఎం ఓ డా.జయమల, డా.దామో దర్,డా.రాజ్‌కుమార్,డా.సంధ్య ,డా.భార్గవ్,డా.జోహ్రా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రావిరాల ఈ-సిటీ కి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - సుజెన్ మెడికేర్ తయారీ కేంద్రం ప్రారంభోత్సవానికి తరలిరావాలి
## - మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు

**మహేశ్వరం, జనవరి 08,(ప్రజా జ్యోతి)** రావిరాల ఈ-సిటీ సుజెన్ మెడికేర్ తయారీ కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు కోరారు. మహేశ్వరం మండలం తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలో ?రావిరాల గ్రామ ప్రాంత పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా, ఈ-సిటీ (ఈ సిటీ), రావిరాల వద్ద సుజెన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ (సుజెన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్) వారి నూతన తయారీ కేంద్రాన్ని అత్యంత వైభవంగా ప్రారంభించబోతున్నారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తా రని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు అన్నారు. రావిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, క్రియాశీల కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి, మన ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు అన్నారు.



## వికేర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం
## - ప్రారంభించిన సినీ నటి నివేతా పేతురాజ్

**జూబ్లీహిల్స్, జనవరి 8 (ప్రజాజ్యోతి) :** ప్రముఖ సినీనటి నివేతా పెతురాజ్ హైదరాబాద్ జూబ్లీహిల్స్లో వికేర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ను ఘనంగా ప్రారంభించారు. ఈ కేంద్రం భారతదేశంలోనే తొలి 'సింగిల్-డే ఫేషియల్ ఆర్కిటెక్చర్ణ సదుపాయాన్ని అందించడం విశేషం. ఈ సందర్భంగా నివేతా పెతురాజ్ మాట్లాడుతూ.. ఆధునిక స్కిన్ కేర్కు అవసరమైన అన్ని సదుపాయాలు ఒకే చోట లభించడం ఆనందంగా ఉందన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలే అందానికి మూలమని, తాను షుగర్, ఫ్యాట్ ఫుడ్కు దూరంగా ఉంటానని తెలిపారు. వికేర్ గ్రూప్ వ్యవస్థాపకులు, ఎండీ ఈ. కరోలిన్ ప్రభా, సీఈఓ ముకుందన్ సత్యనారాయణన్ మాట్లాడుతూ, గ్లోబల్ ప్రమాణాలతో పరిశోధన ఆధారిత, నైతిక ఎస్తేటిక్ చికిత్సలను అందించడమే లక్ష్యమన్నారు. అత్యాధునిక లేజర్ టెక్నాలజీలు, ఏఐ ఆధారిత స్కిన్ అనాలిసిస్తో ఈ సీఓఈ భారతదె శాన్ని గ్లోబల్ ఎస్తేటిక్ మ్యాప్పై మరింత బలంగా నిలబెడుతుందని నిర్వాహకులు తెలిపారు.



# హలో కామ్రేడ్... చలో ఖమ్మం

**- సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**
**- సిపిఐ భారీ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ**

**చేవెళ్ల జనవరి 08(ప్రజా జ్యోతి):** ఖమ్మంలో ఈ నెల 18న జరుగనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో చేవెళ్లలో సిపిఐ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ కార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు నియోజకవర్గ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ..ఖమ్మంలో జరిగే కామ్రేడ్ సభకు చేవెళ్ల నియోజవర్గం నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈనెల 11న శంషాబాద్లో జరిగే జన సేన దళ్ శిక్షణ శిబిర తరగతులకు చేవెళ్ల నియోజకవర్గం నుండి యువతి యువకులు అబశ్రీశ్రీపాల్గొనాలని కోరారు. ఈ శతాబ్ది ఉత్సవాల్లో దేశవ్యాప్తంగా కామ్రేడ్స్ పాల్గొంటారని చెప్పారు. ముగింపు సభ ర్యాలీలో ఐదు లక్షల మందితో ఖమ్మం పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నామని కార్మికులు కర్షకులు రైతులు ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి రామస్వామి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభు లింగం జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి బీకేయం జిల్లా అధ్యక్షుడు అంజయ్య మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్ షాబాద్ మండల సహాయ కార్యదర్శి నరసింహులు మొయినాబాద్ మండల నాయకులు జలీల్ వెంకటయ్య శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్ అమృత పాపయ్య వార్డు నెంబర్ అంతారం జయమ్మ లలిత వెంకటమ్మ సాయిలు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.




## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**బోయిన్ పల్లి, జనవరి 8. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ను గురువారం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తుకారం గేట్‌లోని ఎమ్మెల్యే నివాసంలోను, పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోను పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ తనను కలిసిన ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సంవత్సరం అందరికీ ఆనందం, ఆరోగ్యం, శాంతి కలగాలని ఆకాంక్షించారు. జేబీఎస్‌ఉశామీర్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా లోతుకుంట ప్రాంతంలో ఉన్న హనుమాన్ దేవాలయం తొలగింపుకు గురయ్యే పరిస్థితి ఏర్పడడంతో, అక్కడి స్థానికులు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి దేవాలయ పరిరక్షణకు సహకరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడి దేవాలయ పరిరక్షణకు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గ ప్రజలు పలు సమస్యలపై వినతులను అందజేయగా, వాటిని స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసం , క్యాంపు కార్యాలయం నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషుల సందడితో కోలాహలంగా మారింది.

# పేదల ఇంటికి పెద్ద సాయం

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు ఆర్థిక సాయం**
**అందించిన వెంకటరమణ రెడ్డి**
**సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు**

**శామీర్ పేట్, జనవరి 08, (ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో ప్రభుత్వం ద్వారా మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లబ్ధిదారులకు మూడుచింత పల్లి మాజీ ఉప సర్పంచ్ వంగ వెంకటరమణ రెడ్డి గురువారం ఆర్థిక సాయం అందించారు. మొదటి విడత లో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైన మహంకాళి ఆంజనేయులు చారి, జయలక్ష్మ లకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రొసిడింగ్ లను అందించింది. అయితే ఆర్థిక స్థోమత లేకపోవడం తో ఇళ్ల నిర్మాణం పనులు చేపట్టలేదు. దీంతో విషయం తెలుసుకున్న మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగ వెంకటరమణ రెడ్డి స్వయంగా లబ్దిదారులను కలిసి బేస్మేట్ నిర్మాణం చేపట్టేందుకు ఐదు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇంటికి 1లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తానని తెలిపి, మహంకాళి ఆంజనేయులు, జయలక్ష్మల, ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. నిరుపేదలకు ఆర్థిక సహాయం చేయడంతో లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతూ, సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రాజేంద్రప్రసాద్ గౌడ్, వేణుగోపాలరావు, కాంగ్రెస్ నాయకులు, సదాశివారెడ్డి, జగ్రిపోతుల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



## కమ్మగూడ హర్షిత గెస్ట్ హౌస్ వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

**ముగ్గురిని అదుపులోకి తీసుకున్న వనస్థలిపురం పోలీసులు**

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 08 (ప్రజాజ్యోతి)** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సాగర్ హైవే తుర్కయంజాల్ కమ్మ గుడలోని హర్షిత గెస్ట్ హౌస్ పై వనస్థలిపురం పోలీసులు దాడి చేయడం జరిగిందని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం అందడంతో పై అధికారుల అనుమతితో దాడులు నిర్వహించామన్నారు. వ్యభిచారం చేస్తున్న ఇద్దరు యువతులు ఢిల్లీ, ఇతర రాష్ట్రానికి చెందిన మరో యువతిగా గుర్తించామన్నారు. హర్షిత గెస్ట్ హౌస్ రిసిప్షనిస్టు షేక్ ఖలీల్ (27)ను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. హరిత గెస్ట్ హౌస్ మెయిన్ ఆర్గనైజర్ ఆదిత్య చౌదరి అంతకుముందే అక్కడి నుండి పారిపోవడం జరిగిందని, ఇద్దరు మహిళలను రెస్క్యూ హోం కి తరలించడం జరిగిందన్నారు.

# ప్రజలకు విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలి

**కాలనీలో వేలాడుతున్న విద్యుత్ వైర్లను తొలగించాలి**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**విద్యుత్ ప్రజా బాటలో భాగంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన విద్యుత్ అధికారులు**



**రాజేంద్రనగర్, జనవరి 08 (ప్రజా జ్యోతి)** ప్రజలకు విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. విద్యుత్ ప్రజా బాటలో భాగంగా రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ఈ శ్రీరామ్ మోహన్ గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి పూలబుకే అందజేసి విద్యుత్ బస్తీలో భాగంగా ట్రాన్స్ఫార్మర్ వద్ద పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న విద్యుత్తు రాయితీలను ప్రజలకు సక్రమంగా అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తుంది అన్నారు. ప్రతి పేదవాడికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ సౌకర్యాన్ని అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి అందే విధంగా కృషి చేయాలన్నారు. కాలనీలలో కొన్ని ప్రాంతాలను విద్యుత్ వైర్ ఇండ్లపై నుండి ఉన్నాయని అంతేకాకుండా వేలాడుతున్న విద్యుత్ వాళ్లను కూడా తొలగించి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ప్రజా బాటలో ప్రజల నుంచి స్వీకరించిన విజ్ఞాపన పత్రాలను క్షత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు రత్నాకర్, చంద్రశేఖర్, భాస్కర్, ఈశ్వర్, ప్రసాద్, సతీష్, సాయి కుమార్, నరసింహ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగురవెయాలి

**- మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి**
**- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం**



**చేవెళ్ల జనవరి 08(ప్రజా జ్యోతి):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం చేవెళ్ళ మున్సిపల్ కేంద్రంలో కెజీఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ? ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చెయ్యడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. ?ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన 'ఆరు గ్యారంటీలు', ఇతర హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు మహాలక్ష్మ పథకం వంటి అంశాల్లో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయంలో బిఆర్ఎస్ చేసిన? అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, అభ్యర్థుల విజయం కోసం సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, దేశమోల్ల ఆంజనేయులు, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, చందు, రామా గౌడ్, ఊరడి నరసింహులు, మాధవ్ రెడ్డి, దండు సత్యం, ఊరడి రాంప్రసాద్, రాఘవేందర్ రెడ్డి, సుదర్శన్, తోట శేఖర్, జంగారెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, రాములు, చాకలి కృష్ణ, శ్రీనివాస్ విటలయ్య, మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని, సిహెచ్ వెంకటేష్, భాస్కర్ రెడ్డి, ఆసిఫ్, పృథ్వీ, ఉపేందర్, శేఖర్, మహేందర్, నందు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయిన్‌పల్లిలో సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

**- జిహెచ్ఎంసీ కమిషనర్‌కు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ వినతి**





**బోయిన్‌పల్లి, జనవరి 8 (ప్రజాజ్యోతి):** ఇటీవల ప్రభుత్వం చేపట్టిన జిహెచ్ఎంసీ డివిజన్ వార్డుల పునర్విభజనలో భాగం గా కొత్తగా ఏర్పాటు చేసి న బోయిన్‌పల్లి సర్కిల్ కా ర్యాలయాన్ని బోయి న్‌పల్లిలోనే ఏర్పాటు చే యా లని ఓల్డ్ బోయి న్‌పల్లి 119 డివిజన్ హ్యా ట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ డివ ాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గ్రేటర్ హైద రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఢ స్పెషల్ ఆఫీసర్ ఆర్. వి. కర్ణన్, ఐఏఎస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఓల్డ్ బోయిన్‌పల్లి, పరిసర ప్రాంతాల ప్రజలకు సర్కిల్ కార్యాలయం బోయిన్‌పల్లిలో ఉంటే పరిపాలనా సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ అంశంపై కమిషనర్ సానుకూలంగా స్పందించి, దీనిపై పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. అనంతరం మల్కాజిగిరి జోనల్ కమిషనర్‌కు కూడా ఈ విషయాన్ని ఇండాస్ చేసినట్లు వెల్లడించారు.

## పెరిగిన జనాభా అనుకూలంగా పారిశుద్ధ కార్మికులను పెంచాలి పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడవరమ్మఐలయ్య గౌడ్




**కుత్బుల్లాపూర్ జనవరి 8(ప్రజా జ్యోతి)** జగద్గిరిగుట్ట మగ్దుమ్ నగర్ లో చింతల్ సర్కిల్ నూతనంగా వచ్చిన ఉప కమిషనర్ లావణ్యతో కలిసి ప్రజలకు పారిశుద్ధ అవగాహన కల్పిం చారు డంపింగ్ యార్డ్ ఉన్న కాళీ ప్రదేశాలలో చెత్త వేయడం నివారించలేకపోతున్నా రవి దానివలన విపరీతమైన దోమలు దుర్వాసన వస్తుందని అన్నారు పెరిగిన డివిజన్స్ జనాభా ప్రకారం పారిశుద్ధ కార్మికులను పెంచాలని చిం తల్ సర్కిల్ ఉప కమిషనర్ లావ ణ్య కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐలయ్య గౌడ్ కోరారు ఈ సం దర్భంగా చింతల్ సర్కిల్ ఉప కవి ుష నర్ లావణ్య మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండడానికి ప్రజలు సహ కరించాలని ప్రతి ఒక్కరూ ఇంటి ముందు వచ్చే చెత్త రిక్షలో చెత్త వెయ్యాలని అన్నా ు విచ్చలవిడిగా చెత్త వేస్తే చర్యలు తప్పవని అన్నారు చెత్త రిక్షల ను పెంచి ప్రజల కు అనుకూలంగా ఏర్పాటు చేస్తానని అన్నారు పరిసరాలు పరిశుభ్రం గా ఉంటేనే ఆరోగ్యం బాగుంటదని ప్రతి పౌరుడు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని పిలుపునిచ్చారు చింతల్ సర్కిల్ ఏడి శేఖర్ సీఈఓ సురేష్ పరిశుద్ధ సూపరె ్వజర్ అభిషేక్ ఆర్ పి సత్యలక్ష్మ ఝాన్సీ సమైక్య గ్రూపు మహిళలు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొని పారి శుద్ధ అవ్వగానే కల్పించారు

# తెలంగాణ జాగృతిలో ఉద్యమ కారుల సంక్షమ అధ్యయన కమిటీ ఏర్పాటు

**తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉద్యమ నాయకుడు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి సారథిగా బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితమ్మ**



**మహేశ్వరం, జనవరి 08,(ప్రజా జ్యోతి)** భవిష్యత్ మ్యానిఫెస్టోకు పునాదితెలంగాణ జాగృతి నూతన ప్రాంతీయ రాజకీయ పార్టీగా రూపు దిద్దుకునే దిశగా కీలక అడుగులు వేస్తోంది. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసేందుకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ సుమారు 30 అంశాలతో కూడిన అధ్య యన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీలో ఉద్యమ నాయకుడు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి సభ్యుడిగా, సారథిగా ఎంపిక చేశారు. తెలంగాణలో ఉన్న వేలాదిమంది ఉద్యమ కారులు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేయడం ఈ కమిటీ ప్రధాన లక్ష్యంగా ఉండనుంది. తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారుల సంక్షమం, వారి కుటుంబాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ జాగృతి సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా నేడు ప్రత్యేకంగా ఉద్యమకారుల సంక్షమ అధ్యయన కమిటీ” ని ఏర్పాటు చేసినట్లు తెలంగాణ జాగృతి ఒక ప్రకటనలో తెలిపింది. కప్పాటి పాండురంగారెడ్డి నేతృత్వంలో ఈ కమిటీతెలంగాణ ఉద్యమకారులు ఎదురుకొంటున్న సమస్యలు ప్రభుత్వ హామీలు వారి స్థితి గతులు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత కూడా నెరవేరని న్యాయ బద్ధమైన అంశాలపై విస్తృతంగా అధ్యయనం చేయనుంది. ఈ అంశాలన్నింటి నీ భవిష్యత్ తెలంగాణ జాగృతి పార్టీ మ్యాని ఫెస్టోలో పొందుపరిచే విధంగా నివేదిక సిద్ధం చేయనున్నారు. మలిదశ ఉద్యమకారుడు మొదటి నుండి తెలంగాణ ఉద్యమంలో మొదటి నుండి జై తెలంగాణ, టిఆర్ఎస్ పార్టీలలో స్థాపించినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రం ఎర్పాటు అయినంత వం-కు ఉద్యమంలో ఉద్యమ కారుడిగా, ఉద్యమ నాయకుడిగా పనిచేసిన అనుభవం ఉండడం ఉద్యమ కారుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. కవితక్కకు విదేయుడిగా ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కమిటీలో ఇతర సభ్యులు ఈ కమిటీలో పాండురంగారెడ్డికి అనుబంధంగా పనిచేయడానికి ననావత్ రాజేష్ నాయక్( ములుగు జిల్లా), బండారు శ్రీనివాస్ గౌడ్ (పెద్దపల్లి జిల్లా), సాలం వీరెందర్ (మేడ్చల్ జిల్లా) వీరిని సభ్యులుగా ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ కారుల సమస్యల సాధన ధ్యేయంగా ఈ కమిటీ పని చేయనుందని, వారి పోరాటమే తెలంగాణ జాగృతి భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. తెలంగా ణలో నూతన ప్రాంతీయ పార్టీగా తెలంగాణ జాగృతి ఏర్పాటవ్వడం ఖాయమనే సంకేతాలు కనిపిస్తున్న తరుణంలో ఈ అధ్యయన కమిటీల ఏర్పాటు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి కర పరిణామంగా మారింది. ఉద్యమకారులు సంక్షమ కమిటీకి నేతృత్వం వహించే అవకాశం వచ్చిన సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ “తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది నిస్వార్ధంగా పనిచేశారు. వారి త్యాగాలను, వారు పడ్డ కష్టాలను స్మరించుకుంటూ, వారికి అండగా నిలవడమే ఈ కమిటీ ప్రధాన ఉద్దేశం. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు దిశానిర్దేశంతో ఈ కమిటీని నియమించడం జరిగింది.” అని పేర్కొన్నారు. ?కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశాలు

క్షత్రస్థాయిలో ఉద్యమకారుల ప్రస్తుత ఆర్థిక, సామాజిక స్థితిగతులను అధ్యయనం చేయడం. అనారోగ్యంతో లేదా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఉద్యమకారులను గుర్తించడం. వారికి సంస్థ ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయ సహకారాలు అందించవచ్చో పరిశీలించి, సమగ్ర నివేదికను రూపొందించడం. ?నిజమైన ఉద్యమకారులకు తగిన గుర్తింపు దక్కేలా చూడటం. ?ఉద్యమకారుల సంక్షమానికి తెలంగాణ జాగృతి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఈ కమిటీ ద్వారా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# సికింద్రాబాద్ అస్థిత్వాన్ని దెబ్బతీసే కుట్రలు సాగనివ్వం : తలసాని శ్రీనివాస్ యాదవ్




**సికింద్రాబాద్ / బోయిన్‌పల్లి, జనవరి 8 (ప్రజాజ్యోతి):** ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన సికింద్రాబాద్ ప్రాంత అస్థిత్వాన్ని దెబ్బతీయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. గురువారం పద్మారావు నగర్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారం భ కార్యక్రమానికి హాజరైన ఆయన, అనంతరం స్థానికంగా మీడియాతో మాట్లాడాం. సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 11వ తేదీన బాలంరాయ్‌లోని లీ ప్యాలెస్‌లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వాణిజ్యఉవ్యాపార, కార్మిక సంఘాలు, వివిధ కాలనీలు, బస్తీల కమిటీల ప్రతినిధులతో విస్తృత సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు నిర్వహించనున్న భారీ ర్యాలీతో పాటు భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తామని వెల్లడించారు. హైదరాబా ద్ఉసికిం ద్రాబాద్ జంట నగరాలుగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, 1806 సంవత్సరంలో సికింద్రాబాద్ ప్రాంతం ఏర్పడిందని గుర్తు చేశారు. 1897లో నిజాం కాలంలో 120 అడుగుల ఎత్తుతో నిర్మించిన క్లాక్‌టవర్ ఈ ప్రాంత చరిత్రకు సజీవ సాక్ష్యమని పేర్కొన్నా రు. సికింద్రాబాద్ పేరు, చరిత్రను తుడిచివేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. హైద రాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పేర్లతో మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు వంటి ఆందోళన కార్యక్రమాలను దశలవారీగా చేపడతామని హెచ్చరించారు. ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన పోరాటం కాదని, సికింద్రాబాద్ ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన ఉద్యమమని స్పష్టం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ఉద్యమ సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఇది రాచరిక పాలన కాదన్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. ప్రజల అభిప్రాయాలను పక్కనపెట్టి, చరిత్రను విస్మరించి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్, అంబులెన్స్ సురేష్, ఏసూరి మహేష్, బాబురావు, మహేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివంగత రిటైర్డ్ ఎంఈఓ వెంకట్ రావు శంభు జ్ఞాపకార్థం...

## అంగన్వాడీ భవనానికి స్థలం విరాళం చేసిన కుటుంబ సభ్యులు





**కొడంగల్ జనవరి 08 ప్రజా జ్యోతి న్యూస్:** కొడంగల్ మండలం పెద్ద నందిగామ గ్రామంలోని అంగన్వాడీ పాఠశాలకు సొంత భవనం లేక చిన్నారులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో దివంగత రిటైర్డ్ మండల విద్యాధికారి వెంకట్ రావు శంభు కుటుంబం గొప్ప మనసు చాటుకుంది. అంగన్వాడీ పాఠశాల భవన నిర్మాణం కోసం తమ సొంత భూమిని విరాళంగా ఇవ్వాలని కుమారులు నిర్ణయించారు. స్థానిక సర్పంచ్ చెన్బస్ కుమార్, మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి విజ్ఞప్తికి స్పందించిన శంభు వెంకట్ రావు కుమారులు అరవింద్ రావు శంభు, రాఘవేందర్ రావు శంభు, లక్ష్మణ్ రావు తమ తండ్రి, వెంకట్ రావు శంభు, దివంగత తల్లి అనుసూయ బాయి శంభు వారి జ్ఞాపకార్థం అంగన్వాడీ పాఠశాల భవనం నిర్మించేందుకు స్థలాన్ని విరాళంగా అందజేశారు. దివంగత వెంకట్ రావు శంభు ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా, మండల విద్యాధికారిగా కొడంగల్ నియోజకవర్గంలో సేవలందించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని గ్రామ పెద్దలు గుర్తు చేశారు. బుధవారం అంగన్వాడీ పాఠశాల భవన నిర్మాణానికి సర్పంచ్ చెన్బస్ కుమార్ ఆద్వర్యంలో రాఘవేంద్రరావు శంభు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి శంభు వెంకట్ రావు కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో వారి పేరు మీద పాఠశాల భవనం నిర్మించుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డేవిడ్, రవికుమార్, మార్కెట్ యార్డ్ కమీషన్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఆరిఫ్, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం చంద్రప్ప, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కె. భీమప్పతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సర్పంచులు వారి గ్రామ పంచాయతీ పరిధిలో గల్లి గల్లి పర్యటించి సమస్యలు తెలుసుకోవాలి.

### మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి.

### సర్పంచుల కోరం అధ్యక్షుడిగా కోస్గి సురేందర్ ఏకగ్రీవ ఎన్నిక



**మోమిన్ పేట్ జనవరి 8 (ప్రజా జ్యోతి )**సర్పంచుల కోరం అధ్యక్షుడిగా కోస్గి సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి. మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్ తెలిపారు మోమిన్పేట్ మండలం లో గల బి కే ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా కోస్గి సురేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచులు వారి గ్రామపంచాయతీ పరిధిలో గల్లి గల్లి పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు ప్రజల్లో మమేకమై పనిచేయాలన్నారు సర్పంచులు అందరితో కలిసిమెలిసి ముందుకు సాగాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

# బి ఆర్ ఎస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుంది.

### మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

### నూతన సర్పంచులను సన్మానించారు







**మోమిన్ పేట్ జనవరి 8 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట్. టిఆర్ఎస్ పార్టీ ఎల్లో వేళలో మీకు అండగా ఉంటుందని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మోమిన్ పేట్ లోని ఏజేఆర్ ఫంక్షన్ హల్ లో జరిగిన మోమిన్ పేట్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మద్దతు తో గెలిచినా మరియు పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థుల సన్మాన కార్యక్రమం లో మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తో కలిసి పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సర్పంచ్ అనేది పవర్ ఫుల్ పోస్ట్ సర్పంచ్ లేకుంటే గ్రామంలో ఏ కార్యక్రమం జరగదు అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ ఎప్పుడూ ఉంటుందో, ఎప్పుడూ పోతుందో రోజు చూస్తూనే ఉన్నాం. అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రోజు జనరేటర్ పెట్టుకున్నారు అని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయంలో 24 గంటలు కరెంటు ఉండేదన్నారుగ్రామాల్లో కేసిఆర్ అమలుచేసిన పనులు చేయండి మిమల్ని ప్రజలు గుర్తుపెట్టుకుంటారు అన్నారు, మీమీద తప్పుడు కేసులు పెడితే ఎవరు భయపడవద్దు మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది. తప్పుడు కేసులు పెట్టిన వాల్ల పేర్లు పింక్ బుక్ లో రాసుకుంటున్నం అని అన్నారు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి అక్రమ కేసులు పెట్టలేదు, మనం అనుకుంటే రేవంత్ రెడ్డి ఆరోజు ప్రజల్లో తిరగకపోతుండే కొత్తగా గెలిచిన సర్పంచ్ లకు ప్రభుత్వం డబ్బులు ఆపేస్తే పార్టీ దృష్టికి తీసుకురండి. పార్టీ మీకు అండగా ఉంటుంది ఎవరు అధైర్యపడద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, జడ్పీమాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు వెంకట్ , సీనియర్ నాయకులు నరసింహారెడ్డి మరియు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి



**మోమిన్ పేట్ జనవరి 8 (ప్రజా జ్యోతి )** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు గురువారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో చెక్కుల ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో 40 మంది లబ్ధిదారులకు రూ ,, 21,11,500 /బిల చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు నిరుపేదలకు ఆర్థిక భారం పడకుండా అత్యవసర సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులు జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

# నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎల్ సిడిసి కార్యక్రమం

### -పీహెచ్ సి డాక్టర్ జ్యోతి.



**ధారూర్ జనవరి 08(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో డిసెంబర్ 18నుండి 31వరకు నిర్వహించిన కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నాడు 15 మంది కుష్టి వ్యాధి అనుమానితులను డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో కుష్టి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అందులో ఒకరికి కుష్టి వ్యాధి ప్రారంభ దశలో ఉన్నట్లు డాక్టర్ గుర్తించి చికిత్స అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ లు సిహెచ్ఓ. మహమ్మద్ హాలీ సూపర్వైజర్లు. జంగయ్య. ఉమా. ఏఎన్ఎంలు రాధా రాణి. లలిత. యాదమ్మ. ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# చౌడాపూర్ లో సీజన్ 06 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి)** జనవరి 08 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని సంక్రాంతి పండుగ సందర్భంగా చౌడాపూర్ గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గ్రామ పెద్దల సహకారంతో పెట్టడం జరిగింది. తేది: 9,నుంచి 14 వరకు క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది కాబట్టి ఈ క్రికెట్ టోర్నమెంట్ ని పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని మండల క్రీడాకారుల అసోసియేషన్ తెలపడం జరిగింది. గెలుపు పొందిన వారిని మొదటి బహుమతి,15000/ వేల రూపాలు రెండో బహుమతిగా 7,500/ రూపాలు గా ఇవ్వబడుతుందని క్రీడాకారుల అసోసియేషన్ తెలియజేయడం జరిగింది.



# నాగ్సన్ పల్లి లో ఉచిత పశు గర్భకోశ వ్యాధి చికిత్స వైద్య శిబిరం

**- పాడి రైతులకు వైద్య శిబిరాలతో ఎంతో మేలు.**

**- జిల్లా పశువైద్య అధికారి సదానందం.**



**ధారూర్ జనవరి 08(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని నాగ్సన్ పల్లి గ్రామంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశువైద్య పశు సంరక్షణ శాఖ వారి సహకారంతో గ్రామ సర్పంచ్ రేఖ సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నాగ్సన్ పల్లి గ్రామంలో ఉచిత పశుగర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించినట్లు మండల మండల పశు వైద్య అధికారి డాక్టర్ కుమారస్వామి తెలిపారు. ముఖ్యఅతిథిగా జిల్లా పశు వైద్యాధికారి సదానందం పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈయన సందర్భంగా అయన మాట్లాడుతూ....గ్రామాలలో పాడి పశువులకు వైద్య శిబిరాలలో చికిత్స చేయడంపై ముందస్తు రోగాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టవచ్చు పాడి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ పథకాల గురించి వివరించి లేగ దూడలకు నట్టల మందు వేస్తూ పాల ఉత్పత్తులను మెరుగుపరిచే విధంగా రైతులకు సూచనలు చేస్తూ గోపాలమిత్ర సభ్యులు ఇలాంటి పశు గర్భకోశవ్యాధి చికిత్స నిర్వహించడం రైతులకు ఎంతో మేలు చేకూరుస్తుందని వారి సహకారంతో రైతులకు ఎంతో మేలు చేకూరే విధంగా వైద్య శిబిరాలు నిర్వహించడం ఇలాంటి వైద్య శిబిరాలను రైతులు ఉపయోగించుకొని అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశిధర్ రెడ్డి. మండల పశు వైద్య అధికారి కుమారస్వామి. గ్రామ సర్పంచ్ రేఖ సత్యనారాయణ ఉపసర్పంచ్ రాములు. పాడి రైతులు గ్రామ ప్రజలు గోపాలమిత్ర సభ్యులు యాదయ్య. వారి బృందం వీఎల్ఓ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్.



**ధారూర్ జనవరి 08( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హర్ష చౌదరి పీహెచ్‌సీని శుక్రవారం నాడు సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతి. సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 08**: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని వీరాపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కిష్టయ్య ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించ ుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ హోదాలలో స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులు వారి యొక్క లక్ష్యన్ని ఏర్పరచుకొని ఇదే విధంగా స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదుగుతామని పలువురు విద్యార్థిని, విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు జంగమ్మ, గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ గాలి అమృత, గ్రామపంచాయ ఁతీ కార్యదర్శి చందు, ఉపాధ్యాయులు ప్రసాద్, మహేందర్, సునిత, నరేష్, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎన్ ఎస్ ఎస్ శిక్షణ శిబిరం ముగింపు:

**- ముగింపు శిక్షణ శిబిరంలో సమగ్ర జీవన నైపుణ్యం**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బుమ్రాస్పేట్ ఎంఈఓ హరిలాల్**



కోడంగల్ జనవరి 08 ప్రజా జ్యోతి న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోడంగల్ ఎన్. ఎస్. యూనిట్ –1 మరియు యూనిట్–2 ల సంయుక్త ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం ఏడవ రోజు ముగింపు కార్యక్రమం లో ముఖ్య అతిథిగా శ్రీ. హరిలాల్, వీ. జు. నా., బొమ్రాస్ పేట మండలం, పాల్గొని వాలంటీర్లలను ఉద్దేశించి విద్య తో పాటు సామాజిక సేవ, క్రమశిక్షణ, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం వంటివి నేర్చుకొనుటకు చీూ శిబిరం ఒక ప్రత్యేక వేదిక అని తెలియజేసినారు. అదేవిదంగా వాలంటీర్లు నిర్వహించిన సంక్షమ పథకాల ర్యాలీ, పరిశుభ్రత పై ర్యాలీ, ఆరోగ్యం, శానిటేషన్, బడి మానివేసిన పిల్లల సర్వేలు చాలా ఆకర్షణీయంగా, విశ్వసనీయంగా ఉన్నాయి అని కొనియాడినారు. కళాశాల ప్రిన్సిపల్ డా. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలోని జాతీయ సేవ సంస్థలలో చీూ అత్యంత ఎక్కువ మంది వాలంటీర్ లను కలిగిన సంస్థ అని చెబుతూ వాలంటీర్లు నిర్వహించిన కార్యక్రమాలను కొనియాడినారు. గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ వాలంటీర్లు ప్రత్యేక శీతాకాల శిబిరం లో బిచేసిన కార్యక్రమాలు, సలహాలు గ్రామ అభివృద్ధి తోడ్పడతాయని తెలియజేసినారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్మిట్కల్ చిట్టెమ్మ, వెంకట రెడ్డి ,ఉపసర్పంచ్ దాసరి చంద్రప్ప, పంచాయతీ సెక్రటరీ నాగరాజు ,డా. నవ్యశ్రీూజ, తెలంగా పోరాట యోధుడు గోవింద్ గౌడ్, వర్డ్ మెంబెర్స్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ రఫియా ఖానాము, రాంబాబు, యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లు డా. ఆర్. శ్రీనివాస్, డా. ఈ. సొమ్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కాకగూడ బ్రుక్‌బాండ్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనుల ప్రారంభం

**- రూ.5 లక్షల కంటోన్మెంట్ బోర్డు నిధులతో పనులు**

**బోయిన్‌పల్లి, జనవరి 8 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నిధులు రూ. 5 లక్షల వ్యయంతో 5వ వార్డు పరిధిలోని బ్రుక్‌బాండ్ కాలనీ, కాకగూడలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ మాట్లాడుతూ, తాను నిత్యం స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ పరిష్కార దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే స్థానిక పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ సహకారంతో అవసరమైన చోట్ల ఎంపీ నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కంటోన్మెంట్ పరిధిలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులను దశలవారీగా అమలు చేస్తామని ఆమె భరోసా



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ సీపీఎస్. ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ పి. ప్రభాకర్ రావు, సెక్రటరీ కె. శశిధర్, ట్రెజరర్ ఎం. రమేష్, సభ్యులు మహేష్ కుమార్, యమునా చారి, వి.ఎస్. సంతోష్, చింతన్ సోలంకి, ఐ. కిషన్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మగూడ హర్షిత గెస్ట్ హౌస్ వ్యభిచార గృహంపై కేసు నమోదు

## ముగ్గురిని అదుపులోకి తీసుకున్న వనస్థలిపురం పోలీసులు

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 08 (ప్రజాజ్యోతి)** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సాగర్ హైవే తుర్కయంజాల్ కమ్మ గుడలోని హర్షిత గెస్ట్ హౌస్ పై వనస్థలిపురం పోలీసులు దాడి చేయడం జరిగిందని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లుగా సమాచారం అందడంతో దాడులు నిర్వహించామన్నారు. వ్యభిచారం చేస్తున్న ఇద్దరు యువతులు ఢిల్లీ ఇతర రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించామన్నారు. వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. హర్షిత గెస్ట్ హౌస్ వ్యభిచార గృహం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు.

# కాలనీల అభివృద్ధే లక్ష్యం

**-ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**

**- జక్కిడి రఘువీర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని సాయి నగర్ కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం కమ్యూనిటీ హాల్ వద్ద బోరు వేయించే కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎల్.బి.నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పనులను ప్రారంభించినందుకు వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు జయచంద్రా రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ను ఆదర్శంగా తీసుకొని ప్రారంభించిన మా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం, అలాగే ఈ సందర్భంగా జక్కిడి రఘువీర్ రెడ్డిని అభినందించారు జీవితంలో మరపురాని జ్ఞాపకంగా నిలిచింది. అని అన్నారు ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధికి నా వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందని, ప్రజా సేవే లక్ష్యంగా ఉ అభివృద్ధే ఆయుధంగా ముందుకు సాగుతున్న మా ప్రయాణంలో ఇది మరో ముఖ్యమైన అడుగు అని, భవిష్యత్తులో కూడా వారికి ఏ సమస్య వచ్చినా ఒక కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, ఎల్.బి.నగర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రంగీశ్వరి, మహేష్ రెడ్డి, సాయినగర్ కాలనీ అధ్యక్షులు యుగేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, బీమిడి వెంకట్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, వెంకట్, కాలనీ పెద్దలు, సంక్షమ సంఘం ప్రతినిధులు, కాలనీ నివాసులు, మహిళలు, టీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

